ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 50 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 16 జూన్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



# మోగిన బడిగంటలు

**రాష్ట్రవ్యాప్తంగా తెరుచుకున్న స్కూళ్లు**
**మళ్లీ రోడ్డెక్కిన బస్సులు, ఆటోలు**
**కొన్నిచోట్ల విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు**

**హైదరాబాద్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**
వేసవి సెలవులు ముగియడంతో సోమవారం స్కూళ్లు పునఃప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ఇంటికే పరిమితం అయిన విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టారు. ఉదయమే మళ్లీ ఆటోలు, బస్సులు రయ్ మంటూ రోడ్లపైకి వచ్చాయి. స్కూల్లను ముస్తాబు చేయడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ స్కూళ్లకు చేరారు. నూతన విద్యా సంవత్సరం. రయ్ మంటూ రోడ్లపైకి వచ్చాయి. స్కూల్లను ముస్తాబు చేయడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ స్కూళ్లకు చేరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో విద్యార్థులు బడిబాట పట్టారు. పాఠశాలలకు తొలిరోజు వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వేసవి సెలవులతో బోసిపోయిన పాఠశాలలు సందడిగా మారాయి. తెలంగాణలో పాఠశాలలు తెరచుకోవడంతో తల్లిదండ్రులు మళ్లీ బిజీ అయ్యారు. కొత్త పుస్తకాలు.. ఏకరూప దుస్తులతో బడులకు వెళ్లే చిన్నారులతో సందడి నెలకొంది. ఈసారి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్తగా అల్పాహారాన్ని అందించనున్నారు. తొలి రోజే పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అమావాస్య రోజు పాఠశాలలు రీఓపెన్ కావడంతో మొదటి రోజు హాజరు శాతం భారీగా తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో

# మెట్రో ప్రాజెక్ట్‌ను కిషన్ రెడ్డే అడ్డంకి

**కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం**
**ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా విఫలం**
**ఎల్ అండ్ టికి రుణ బదలాయంపును అడ్డుకున్న పెద్దమనిషి**
**అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి**
**మోడీ హామీల అమలుపై చెప్పండి...నేను రాజీనామాకు సిద్ధం**
**కిషన్ రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్**




**హైదరాబాద్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**
మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా లేదా అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని ...మిగతా 2లో




# ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం

## విద్యార్థులకు సీఎం రేవంత్ సందేశం

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించిన సర్కార్**
**వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి మాల్ట్ పంపిణీ**
**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సందేశం**
**రాష్ట్రవ్యాప్తంగా 1,269 పాఠశాలల్లో 1.44 లక్షల మందికి ప్రయోజనం**

**హైదరాబాద్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**
వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త విద్యా సంవత్సరం తొలి రోజు నుంచే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని 1,269 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేస్తుండగా, దీని ద్వారా సుమారు 1.44 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త విద్యా సంవత్సరం తొలి రోజు నుంచే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని 1,269 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేస్తుండగా, దీని ద్వారా సుమారు 1.44 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

ఈ పథకం కింద విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి మాల్ట్ అందిస్తారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ ఈ అల్పాహారం వర్తిస్తుంది. ఇప్పటికే అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్లను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు ...మిగతా 2లో




# గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు**
**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం**
**కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేక పోయాయి**
**అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి**
**మీడియా, డిజిటల్ మీడియా ద్వారా చేసిన పనులకు ప్రాచుర్యం**

**హైదరాబాద్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు ...మిగతా 2లో

# ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం



**ట్రూత్ సోషల్ మీడియాలో ప్రకటించిన ట్రంప్**
**ఒప్పందాన్ని స్వాగతించిన ప్రపంచ దేశాలు**

**వాషింగ్టన్,జూన్15 (ప్రభాత ఉదయం)**
పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెర పడింది. అమెరికా-ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. ఈ వారం చివర్లో దీనిపై సంతకాలు జరగనున్నాయి. మూడు నెలలకు పైగా సాగిన యుద్ధం ముగిసిపోవడంతో భారత్ సహా ప్రపంచదేశాలు హర్షం వ్యక్తంచేశాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ...మిగతా 2లో

# సుందర్ పిచాయ్‌కు చేదు అనుభవం

**స్టాన్ ఫోర్ట్ వర్సిటీలో ప్రసంగిస్తుండగా విద్యార్థుల నిరసన**



**ప్రసంగాన్ని బయ్ కాట్ చేస్తూ వెళ్లిపోయిన విద్యార్థులు**

**శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 15 (ప్రభాత ఉదయం)**
గూగుల్ సీఈఓ సుందర్ పిచారుకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన ప్రసంగించేందుకు వేదిక పైకి రాగానే పలువురు స్టాన్‌ఫోర్డ్ విద్యార్థులు వాకౌట్ చేశారు. విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ వ్యతిరేకత వ్యక్తమైంది. ఇజ్రాయెల్ ప్రభుత్వంతో గూగుల్‌కు ఉన్న ఒప్పందాన్ని నిరసిస్తూ పాలస్తీనాకు మద్దతుగా వారంతా వేదిక ...మిగతా 2లో



# పవన్‌ను ఆడిస్తున్న బిజెపి

**బిజెపి కుట్రలో పావుగా మారిన పవన్**

ఇష్టం వచ్చినట్లు తెలంగాణపై మాట్లాడితే ఊరుకోం
పిసిసి చీఫ్ మహేష్ గౌడ్

2



# మోగిన బడిగంటలు

**మొదటి పేజీ తరువాయి**

చాలా తక్కువ మంది విద్యార్థులపై హాజరయ్యారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలోనే విద్యార్థులు హాజరవ్వగా.. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గీతానగర్‌లోని బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఒక్కతే పాఠశాలకు వచ్చింది. తోటి క్లాస్‌మేట్స్ ఎవరూ లేకపోవడంతో ఆ విద్యార్థిని ఒంటరిగానే క్లాస్ రూంలో కూర్చుంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ పునఃప్రారంభ తేదీ అమావాస్య రోజు రావడంతో కొందరు అశుభంగా భావిస్తున్నారు. ఈ రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించడం మంచిది కాదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తెల్లవారి పంపుదామంటే మంగళవారం అవుతుండడంతో ఈ రెండు రోజులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని వారు ఆలోచిస్తున్నారు.




# ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం


**మొదటి పేజీ తరువాయి**

తెలిపారు. 2026–27 రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.
హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. చాలా రోజుల తర్వాత పాఠశాలలు తెరుచుకోవడంతో విద్యార్థుల సందడి నెలకొంది. కొత్త దుస్తులు, బ్యాగులతో విద్యార్థులు ఉత్సాహంగా బడిబాట పట్టారు.

**విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు**

పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. "పాఠశాల కేవలం పాఠాలు నేర్పే ప్రదేశం కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అందుకే విద్యా రంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు అనేక సంస్కరణలు చేపట్టాం" అని సీఎం తన సందేశంలో పేర్కొన్నారు. "అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పౌష్టికాహారం అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఉత్సాహంగా చదువుకోవాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించి, మీ కలలను సాకారం చేసుకోవాలి. విద్య అనేది ఎవరూ దొంగిలించలేని గొప్ప సంపద" అని విద్యార్థులకు సూచించారు.





# సుందర్ పిచాయ్‌కు చేదు అనుభవం

**మొదటి పేజీ తరువాయి**

వద్ద నుంచి వెళ్లిపోయారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ నిరసనకు ప్రాజెక్ట నింబస్ కారణం. ఇజ్రాయెల్, గూగుల్, అమెజాన్ మధ్య కుదిరిన ఈ క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ కాంట్రాక్ట విలువ 1.2 బిలియన్ డాలర్లు. గాజాలో ఘర్షణ విషయంలో ఇజ్రాయెల్ ప్రభుత్వ కార్యకలాపాలకు ఈ ప్రాజెక్టతో ప్రయోజనం లభిస్తోందని స్టాన్‌ఫోర్డ్ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వారం ముందే వాకౌట్ గురించి ప్రకటన చేశారు. అయితే స్నాతకోత్సవ ప్రసంగంలో ఇతర స్పీకర్స్‌లానే పిచారు ఏఐ గురించి ప్రస్తావించకపోయినా.. వ్యతిరేకతను మాత్రం ఎదుర్కొన్నారు. పలువురు విద్యార్థులు వేదిక వద్ద నుంచి వెళ్లిపోతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. కాగా.. తన ప్రసంగాన్ని కొనసాగించిన పిచారు స్టాన్‌ఫోర్డ్‌లో తాను చదివిన రోజుల్ని గుర్తుచేసుకున్నారు. ఆశావహ దృక్పథం అవసరాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రతీ తరం తమదైన రీతిలో కష్టాలను ఎదుర్కొందన్న విషయాన్ని గుర్తుచేశారు. 'మనం డిగ్రీలు తీసుకొని ఈ ప్రపంచంలోకి అడుగుపెట్టిన తర్వాత అదెలా ఉండాలో మనం ఎంచుకోలేం. కానీ, పరిస్థితులను ఎలా అర్థం చేసుకోవాలనేది మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది' అని విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల వాకౌట్ గురించి ఆయనకు ప్రశ్న ఎదురైంది. అయితే ఆ ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు పిచారు ఆసక్తి చూపలేదు. ఈ నిరసన దృశ్యాలను ఎక్స వేదికగా షేర్ చేసిన భాజపా కేరళ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి ప్రవర్తన మూర్ఖత్వానికి నిదర్శమని వ్యాఖ్యానించారు.

# పవన్‌ను ఆడిస్తున్న బిజెపి


**హైదరాబాద్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**

పవన్ కళ్యాణ్ పదే పదే తెలంగాణను కించపరిచేలా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజకీయాల్లో విచ్చలవిడిగా మాట్లాడటానికి ఇదేమీ సినిమా కాదని మహేష్ కుమార్ గౌడ్ హితవు పలికారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై, కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ స్వతహాగా మాట్లాడడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ, ఇతర బీజేపీ నేతలు కించపరిచేలా స్క్రిప్ట్ ఇస్తే, దాని ప్రకారం పవన్ మాట్లాడుతున్నారు. ఆయన పూర్తిగా బీజేపీ ఆడించే తోలుబొమ్మలా మారిపోయారని దుయ్యబట్టారు. తెలంగాణ ఆవిర్భావాన్ని, రాష్ట్ర విభజనను పవన్ కళ్యాణ్ వ్యతిరేకిస్తూ మాట్లాడటం కొత్తేమీ కాదని, గతంలోనూ మోడీతో సహా బీజేపీ నేతలు ఇదే తరహాలో తెలంగాణను అవమానించారని గుర్తుచేశారు. ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేస్తే, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేశారని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు.

# మెట్రో ప్రాజెక్ట్‌ను కిషన్ రెడ్డే అడ్డంకి

**మొదటి పేజీ తరువాయి**

తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు.కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్–1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్–2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్‌అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ




సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్‌అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్‌అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్‌ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు.కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్–2ను అడ్డుకున్నారు. లోకసేభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్–2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసరగా, సవాల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్టాంO–రగ్ కౌంటర్ ఇచ్చారు. 'మోదీ హామీల లెక్క తేల్చండి.. ఆ తర్వాత నా రాజీనామా గురించి మాట్లాడండి' అంటూ ప్రతి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ముందుగా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దేశ ప్రజలకు ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, విదేశాల్లోని నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి భారతీయుడి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని మోదీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీలు ఎంతవరకు అమలయ్యాయో దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, ప్రతి ఖాతాలో రూ.15 లక్షల జమ వంటి కీలక హామీలు నెరవేర్చకపోయినా వాటిపై ఎవరూ ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. తన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కిషన్‌రెడ్డి ముందుగా వీటికి సమాధాని చెప్పాలని నిలదీశారు. ఎన్నికల హామీలు అమలు కాలేదనే కారణంతో ప్రధాని మోదీ తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధపడితే, తాను కూడా తన కేబినెట్‌ను రద్దు చేసేందుకు సిద్ధంగా ఉన్నాననీ సీఎం స్పష్టం చేశారు.

# గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి**

నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ



కోరాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్ సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే సమీక్ష జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలకు రాష్ట్ర స్థాయి నుంచి ప్రతి జిల్లాకో సీనియర్ ఐఏఎస్ అధికారిని స్పెషల్‌ఆఫీసర్ గా నియమించి, ఆ జిల్లాకు పంపించాలని చెప్పారు. స్పెషలాఫీసర్ ఆ జిల్లా కలెక్టర్ కలిసి అన్ని విభాగాల్లో 99 రోజుల పాటు జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ పథకాలపై వచ్చిన స్పందనలన్నింటినీ సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఈ ప్రగతి నివేదికలను విడుదల చేయాలని చెప్పారు. జిల్లాలతో పాటు నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు

# ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం

**మొదటి పేజీ తరువాయి**

తెర పడింది. అమెరికా–ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. ఈ వారం చివర్లో దీనిపై సంతకాలు జరగనున్నాయి. మూడు నెలలకు పైగా సాగిన యుద్ధం ముగిసిపోవడంతో భారత్ సహా ప్రపంచదేశాలు హర్షం వ్యక్తంచేశాయి ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ.. పశ్చిమాసియాలో సుస్థిర శాంతి నెలకొనాలని ఆకాంక్షించాయి. నెలల తరబడి ఉత్కంఠ రేపిన పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని ప్రపంచ దేశాలు ఏకగ్రీవంగా స్వాగతించాయి. ప్రాంతీయ స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అంతర్జాతీయ ఆర్థిక రంగానికి ఊరటనిచ్చేందుకు ఈ ఒప్పందం ఒక అద్భుతమైన దౌత్యపరమైన మలుపు అని ప్రపంచ దేశాల నేతలు అభివర్ణించారు.
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఈ చారిత్రాత్మక ఒప్పందానికి పాకిస్థాన్ ప్రధానంగా మధ్యవర్తిత్వం వహించగా.. ఖతార్, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు దీనిపై హర్షం వ్యక్తం చేశాయి. ఈ ఒప్పందం పూర్తయినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. 'ఇస్లామిక రిపబ్లిక ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! ప్రపంచ నౌకలారా, మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి. ఆయిల్ ప్రవహించనివ్వండి!' అని ట్రంప్ ఉత్సాహంగా ట్వీట్ చేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. ఈ డీల్‌తో హర్మూజ్ జలసంధిలో ఇకపై నౌకల రవాణా నిరాటంకంగా, స్వేచ్ఛగా జరుగుతుందని ఆశిస్తున్నాం. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం చేపట్టే అన్ని చర్యలకు భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుంది. ఈ పరిణామాలను స్ఫూర్తిగా తీసుకుని ఉక్రెయిన్–రష్యా కూడా శాంతి ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షిస్తున్నాం అని మంత్రిత్వ శాఖల అంతర్గత సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడించారు. అమెరికా–ఇరాన్ మధ్య దౌత్యపరంగా చారిత్రక డీల్ జరగడం అభినందనీయం. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవనానికి మార్గం సుగమం చేశాయి. పశ్చిమాసియా మరింత సురక్షితంగా ఉంటుంది. ఈ ఒప్పందాన్ని కృతనిశ్చయంతో అమలుచే



యడం అత్యావశ్యకం అని జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక మెర్జ్ అభిప్రాయపడ్డారు. ఇరాన్–అమెరికా డీల్ శుభపరిణామం. ఈ ఒప్పందాన్ని వీలైనంత వేగంగా అమల్లోకి తీసుకురావాలి. హర్మూజ్ జలసంధిని త్వరగా, భేషరతుగా తెరవాలి. ఎలాంటి ఆంక్షలు, టోల్స్ లేకుండా నౌకల రవాణాను పునరుద్ధరించాలి. అప్పుడే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలం. ఇరాన్ అణు, బాలిస్టిక క్షిపణులకు సంబంధించిన ఆందోళనలను కూడా ఈ డీల్ పరిష్కరించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అన్నారు. ఇరాన్–అమెరికా ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు డీల్ కోసం మధ్యవర్తిత్వం చేసిన దేశాలకు అభినందనలు. ఇప్పుడు అందరి దృష్టి ఈ ఒప్పందం అమలుపైనే ఉంది. హర్మూజ్‌ను శాశ్వతంగా తెరవడంతో పాటు నౌకల భద్రతకు సంబంధించిన సాంకేతిక అంశాల్లో మద్దతిచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. సుస్థిరశాంతికే మా ప్రథమ ప్రాధాన్యం. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొద్దన్న మా వైఖరి ఇప్పటికీ స్థిరంగా ఉందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తెలిపారు. ఈ ఒప్పందాన్ని యావత్ ప్రపంచం కోరుకుంది. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వానికి మార్గం సుగమం చేస్తాయని ఆశిస్తున్నా. మరికొన్ని రోజుల్లో ఈ ఒప్పందంపై సంతకాలు జరగనున్న వేళ.. ప్రస్తుతానికి ఇరుపక్షాలు రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండాలని కోరుతున్నా. దీనికి మధ్యవర్తిత్వం వహించిన దేశాలకు అభినందనలు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా దౌత్య పరిష్కారాలకు మేం నిరంతరం మద్దతు ఇస్తాం తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్

# కేరళలో నిఫా వైరస్ కలకలం

## కోజికోడ్ జిల్లాలో ఒక వ్యక్తికి నిఫా వైరస్ నిర్ధారణ

**తిరువనంతపురం,జూన్15 (ప్రభాత ఉదయం)**

దక్షిణ భారత రాష్ట్రాల్లో మరోసారి నిఫా వైరస్ భయం నెలకొంది. కేరళలోని కోజికోడ్ జిల్లాలో ఒక వ్యక్తికి నిఫా వైరస్ సోకినట్లు నిర్ధారణ కావడంతో రాష్ట్ర యంత్రాంగం అత్యవసర చర్యలు చేపట్టింది. కోజికోడ్‌లోని రమణట్టుకర మున్సిపాలిటీ పరిధికి చెందిన 43 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం కోజికోడ్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలోని ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. పూణెలోని జాతీయ వైరాలజీ సంస్థ నుంచి వైరస్ నిర్ధారణ నివేదిక అందిన వెంటనే కేరళ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేసింది. వైద్య నిపుణుల సూచనల మేరకు బాధితుడికి మోనోక్లోనల్ యాంటీబాడీ చికిత్సను కూడా ప్రారంభించారు. బాధితుడితో ఇటీవల సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించేందుకు అధికారులు విస్తృత స్థాయిలో కాంటాక్ట ట్రేసింగ్ నిర్వహించారు. మొత్తం 87 మందిని పర్యవేక్షణ జాబితాలో చేర్చారు. వీరిలో 58 మంది ఆరోగ్య సిబ్బంది, 14 మంది కుటుంబ సభ్యులు, ఐదుగురు స్నేహితులు ఉన్నారు. అధిక ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ముందస్తు జాగ్రత్తగా క్వారంటైన్‌లో ఉంచారు. అయితే, ప్రస్తుతం పర్యవేక్షణలో ఉన్న ఎవరికీ వైరస్ లక్షణాలు కనిపించలేదని, ఇప్పటివరకు సేకరించిన నమూనాల పరీక్ష ఫలితాలు నెగెటివ్‌గా వచ్చాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వైరస్ సమాజంలో విస్తరించిన సూచనలు లేవని, అందువల్ల ప్రస్తుతం కంటైన్‌మెంట్ జోన్లు ప్రకటించే అవసరం లేదని అధికారులు తెలిపారు. పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం నిపుణుల బృందం కూడా కోజికోడ్ కు చేరుకుంది. కేరళలో నిఫా కేసు వెలుగులోకి రావడంతో పొరుగు రాష్ట్రం తమిళనాడు కూడా అప్రమత్తమైంది. కేరళతో సరిహద్దు కలిగిన నీలగిరి, కోయంబత్తూర్, తేని, కన్యాకుమారి, కడలూరు జిల్లాల్లో ఆరోగ్య శాఖలను సిద్ధంగా ఉంచింది. తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ తదితర సరిహద్దు చెకపోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించి కేరళ నుంచి వచ్చే ప్రయాణికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారిని వైద్య శిబిరాలకు తరలించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచుతున్నారు. కేరళ నుంచి తమిళనాడులోకి వైరస్ వ్యాపించకుండా నిరోధించడానికి సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకునే ప్రాంతాలతో పాటు పర్యాటక ప్రాంతాలైన నీలగిరి (ఊటీ), కోయంబత్తూరు జిల్లాలపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. తమిళనాడు పబ్లిక హెల్త్ డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం.. కేరళ సరిహద్దుల్లోని వాలామార్, ఉడుమలైపేట, నాడుగాని, తాళూర్, చోలాడి, పాట్టవయల్ సహా 13 కీలక అంతర్రాష్ట్ర చెకపోస్టుల వద్ద ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందాలను మోహరించింది. చెకపోస్టుల వద్ద 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులు, నిత్యం పనుల కోసం సరిహద్దులు దాటే వలస కూలీలకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, వాంతులు వంటి నిఫా ప్రాథమిక లక్షణాలు ఉన్నవారిని అధికారులు ప్రత్యేకంగా గుర్తిస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని వెంటనే ఐసోలేషన్‌కు తరలించేందుకు సరిహద్దుల్లో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. నీలగిరి జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేట్ క్లినికలేకు కీలక ఆదేశాలు జారీ చేశారు

# పోలీసులకు చిక్కిన మోస్ట్ వాంటెడ్ 'దొంగ'

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**

తెలుగు రాష్ట్రాల్లో వరుస చోరీలకు పాల్పడుతూ,పలుమార్లు జైలుకెళ్లినా బుద్ధి మార్చుకోని మోస్ట్ వాంటెడ్ నేరస్తుడు రాజేంద్రనగర్ పోలీసులకు చిక్కాడు.నగరంలో వరుస బైక్ చోరీలకు పాల్పడుతూ పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న మోస్ట్ వాంటెడ్ అంతర్ రాష్ట్ర దొంగను సోమవారం రాజేంద్రనగర్ లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు.నిందితుడి నుంచి 10 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి శ్రీనివాస్ నిందితుడి వివరాలను వెల్లడించారు.హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో బైక్ చోరీలకు పాల్పడుతున్న కర్ణాటక రాష్ట్రం కూర్గ్ జిల్లాకు చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గోవిందప్ప కూడిగే అలియాస్ కట్టప్పను అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈనెల 9వ తేదీన బండ్లగూడ జాగిర్ లోని డాన్ బాస్కో స్కూల్ ముందు పార్క్ చేసిన వెంకటయ్య ద్విచక్ర



వాహనాన్ని నిందితుడు చోరీ చేశాడు. వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఆదివారం ఆరాంఘర్ చౌరస్తాలో వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న కట్టప్పను అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో విచారించారు.పోలీసుల



విచారణలో చేసిన నేరాలను ఒప్పుకున్నాడు. నిందితుడు వివిధ ప్రాంతాలలో దొంగిలించిన వాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాజేంద్రనగర్ ఎసిపి తుల శ్రీనివాస్,సీఐ మత్తు యాదవ్,డిఐ నవీన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు జాడుకట్టలు ఇవ్వని అధికారులు

**ముస్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**





రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్ పూర్ లో మున్సిపల్ కార్యాలయం ముందు రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్.మల్లేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు 5 నెలల నుండి పనిముట్లు ఇవ్వకుండా అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.కార్మికులు వారు సొంతంగా డబ్బులు పెట్టుకుని జాడుకట్టలు కొనుకొచ్చి విధులు నిర్వహిస్తున్న అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.ఐదు నెలలకు కార్మికులకు రెండు చీపురు కట్టలు ఇవ్వడం జరిగిందని,అవి కూడా చీపురు కట్టలు ఇచ్చిన ముక్కిపోయి ఉన్నటువంటి జాడుకట్టలు ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పుడు వస్తున్న వర్షాకాలం రోడ్డు పక్కల ఉన్న చెట్లను,మోరీలో ఉన్న మట్టిని తీయాలంటే పారలు,ఇతర పనిముట్లు ఇవ్వకుండా కార్మికులను విధులు నిర్వహించాలని చెప్పడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.ధర్నా అనంతరం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ..కార్మికులకు వారం రోజులలో పనిముట్లు,చీపురు కట్టలు అందిస్తామని హామీ ఇచ్చారు.అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుంటే వారం రోజుల తర్వాత కార్మికులు అందరు విధులు బహిష్కరించి కార్యాలయం ముందే ధర్నా నిర్వహిస్తామని కమిషనర్ కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో చెన్నయ్య,నర్సింగ్ రావు,అండాలు,నిర్మల, భారతమ్మ, యాదమ్మ,శాంతమ్మ,వెంకటమ్మ,చెన్నమ్మ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బాబుల్ రెడ్డి నగర్ లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో ప్రజల సమస్యల పరిష్కారం**

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని జీహెచ్ఎంసీ మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ అన్నారు.బాబుల్ రెడ్డినగర్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు రూ.8 లక్షల సీవరేజ్ పైప్ లైన్ శ్రీ పోచమ్మ దేవాలయం నుండి పోతరాజు మల్లేష్ ఇంటి వరకు వేయడానికి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్యే అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు.కాటేదాన్ డివిజన్ లో ఇంకా ఎక్కువగా దృష్టి పెట్టి బాబుల్ రెడ్డినగర్ లో గల నర్సాబాయి కుంట మంచి అందమైన పార్కు చేయడానికి అన్ని శాఖల అధికారులతో చర్చించి పార్కు ఏర్పాటుకు సైతం చొరవ చూపుతున్నారన్నారు.త్వరలో పార్క్ కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.ఈ పార్కు బాబుల్ రెడ్డినగర్,మార్కండేయనగర్,

సాయిబాబా నగర్,రామకృష్ణ హీల్స్,బృందావన్ కాలనీ,ఆదర్శనగర్ (వడ్డెర బస్తీ),టాటానగర్ దాదాపుగా 15 వేల జనాభాను దృష్టిలో పెట్టుకుని పార్కు నిర్మిస్తున్నట్లు తెలిపారు.అంతేకాకుండా డ్రైనేజీ,కృష్ణవాటర్ మంచినీరు,వీధిదీపాలు వంటి అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.వర్షాకాలం వచ్చినప్పుడు అక్కడ అక్కడ చిన్న గుంతలో నీళ్లు నిలవడంతో కొంత మంది బీఆర్ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునికి లేదని,స్థాయిని మరిచి మాట్లాడవద్దని హితువు పలికారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ సినియర్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రసిడెంట్ ధనంజయ,ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్,ఫాయిమ్,లక్ష్మారెడ్డి,పల్లపు జగన్,పోతరాజు మల్లేష్,ఓరుగంటి మల్లేష్,కోట పవన్,జేసీబీ ప్రకాష్,శివ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభించాలని జోనల్ కమిషనర్‌కు వినతి

**వినతిపత్రాన్ని అందించిన మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడికె మహేందర్**

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని లక్ష్మిగూడ, మల్లికార్జుననగర్ ల నుంచి కాటేదాన్,పద్మశాలిపురం వెళ్లేందుకు ప్రధాన రహదారి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడికె మహేందర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని కోరారు.ఈ మేరకు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డిని కలిసి రోడ్డు ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా అడికె మహేందర్ మాట్లాడుతూ..గత ఫిబ్రవరి నెలలో ఈ రోడ్డు నిర్మాణానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు.కానీ ఇప్పటి వరకు పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు.ఈ ప్రధాన రహదారి పూర్తిగా



గుంతలమయమై రోడ్డు నిండా మురికి నీటితో ప్రజలకు చాలా ఇబ్బంది ఏర్పడుతుందన్నారు.ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.జోనల్ కమిషనర్ కమిషనర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను ఈ పనుల గురించి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్,ఆంజనేయులు,కిషన్ సింగ్ పాల్గొన్నారు.

# ఘనంగా శిశుమందిర్ పాఠశాల ప్రారంభోత్సవం..

**పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,లు**

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**

శిశుమందిర్ పాఠశాలల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోనిమైలార్ దేవ్ పల్లి విలేజ్ లో నూతనంగా స్థాపించిన శిశుమందిర్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా శిశు మందిరం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.శ్రీనివాస్ తో కలిసి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీసరస్వతి శిశు మందిర్ అనేది విలువ ఆధారిత విద్యను,బలమైన ప్రాంతీయ భాషా ప్రావీణ్యాన్ని మేళవించడంలో పేరుగాంచిన పాఠశాలల సముదాయం



తెలుగు రాష్ట్రాలలో శ్రీ సరస్వతి విద్యాపీఠం మార్గదర్శకత్వంలో పనిచేస్తూ,నైతిక విలువలు,సంస్కృతి,రాష్ట్ర లేదా జాతీయ సిలబస్‌లను మేళవించిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు నైతిక విలువలు నేర్పించే శిశు మందిరాల పాఠశాలకు పిల్లల్ని వెళ్లే విధంగా ప్రేరేపించాలని,తగిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రెటరీ నవారు మురళీధర్ రెడ్డి,ఇంచార్జి భూషణం,స్కూల్ కమిటీ ప్రెసిడెంట్



డాక్టర్ భార్గవ్,దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ అక్కెం కృష్ణ యాదవ్,స్కూల్ హెడ్ మాస్టర్ సరస్వతి, నాగరాజు ,సుభాష్,స్థానిక సీనియర్ లీడర్లు డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,రావుల భాస్కర్,సంతు గౌడ్,అడికె జనార్ధన్,పవన్ యాదవ్,కిరణ్,చిన్న జంగయ్య,దాసు, మన్మోహన్ రెడ్డి,బల్ల శీను,రాజు,స్వామి,కిరణ్,శంకర్ రెడ్డి,శిశు మందిర్ ఉపాధ్యాయుల బృందం,స్థానికులు పాల్గొన్నారు.



సిరిగిరి లక్ష్మమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్, లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు

# సిరిగిరి లక్ష్మమ్మకు నివాళులు

**బుద్వేల్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ వాస్తవ్యులు, నవజ్యోతి యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు సిరిగిరి వినోద్ కుమార్ (బిగ్ బాస్) మాతృ మూర్తి సిరిగిరి లక్ష్మమ్మ దశదిన కర్మ సోమవారం రాజేంద్రనగర్ లోని ఆమె నివాసం లో జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని లక్ష్మమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మమ్మ ఇద్దరు కుమారులు సిరిగిరి వినోద్ కుమార్, సిరిగిరి నరసింహ లతో పాటు కుమార్తెలు, అక్కా చెల్లెళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మమ్మ చిత్ర పటానికి సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ తో పాటు నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్, వినోద్ కుమార్ స్నేహితులు ఎం విజయ్ కుమార్, రవి, భీమయ్య లు లక్ష్మమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.



ఆర్టీసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఉద్యోగులు

# రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

**రాజేంద్రనగర్, జూన్ 15(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. 15 జూన్ ప్రజా రవాణా సంస్థలో మొట్టమొదటి ఆర్టీసీ బస్సు నడిచిన సందర్భంగా ఆర్టీసీ ఫార్మేషన్ డే ను డిపో ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఎంయూ రాష్ట్ర నాయకులు ఎంహెచ్ అలీ, డిపో నాయకులు సిహెచ్ సుధాకర్, అంజయ్య ,అగ్రయ్య , జాన్ మహమూద్, అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు వై శ్రీధర్

# పత్తికుంట,హనుమాన్ సాగర్,లలో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

**:భాగ్యనగర్ గణేశ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్**

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లోని పత్తికుంట,హనుమాన్ సాగర్ లలో గణనాధుని నిమజ్జన వేడుకకు సర్వం సిద్ధం చేయాలని భాగ్యనగర్ గణేశ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌ను కోరారు.ఈ మేరకు గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కమిషనర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.గణేష్ నిమజ్జన వేడుకను పత్తికుంట,హనుమాన్ సాగర్ లలో చేపట్టాల్సిన ఆవశ్యకతను జోనల్ కమిషనర్ కు వివరించారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడతూ..గత 30 సంవత్సరాల నుంయి వినాయక చవితి మొదలుకొని అనంత చతుర్దశి వరకు చిన్న పెద్ద వినాయకులు కలిపి దాదాపు 10 నుండి 15 వేల వినాయకులు నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు.చుట్టుప్రక్కల ప్రాంతం వారు స్వచ్ఛమైన,వర్షాధారమైన మంచి నీళ్లలో వినాయకుడిని నిమజ్జనం చేయడానికి వస్తూ ఉంటారన్నారు.రాజేంద్రనగర్ చుట్టుపక్కల ఉన్న చెరువులు,కుంటలు అభివృద్ధి చేసి ఎక్కడికక్కడే నిమజ్జనం చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు.ఈ విషయంపై తాము నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని,దీంతో కేవలం పర్యటనలకు పరిమితమై పనులను మాత్రం చేయించడం లేదన్నారు.ఎంతో దూరం నుంచి గణేష్ మండపాలు వస్తుంటాయని,చేవెళ్ల,శంకర్ పల్లి,మొయినాబాద్,పటాన్ చెరువు, శంషాబాద్,మణికొండ,నార్సింగి,బండ్లగూడ,కాటేదాన్,మైలార్ దేవ్ పల్లి వస్తుంటారన్నారు.కావున ఈ యేడాది అభివృద్ధి పనులు చేపట్టి నిమజ్జనానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ మేరకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షులు జి. బాబురావు,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గుడిసె యాదయ్య, ఎస్సీ మర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి. రవీందర్,ఎస్సీ మోర్చా బిజెపి జనరల్ సెక్రెటరీ ఈ. వేణుగోపాల్,డి.యాదగిరి,శశి,రవీందర్,హేమంత్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు

### నేడు రాజేంద్రనగర్, కిస్మత్ పూర్, గగన్ పహాడ్, షాపూర్‌లలో

# విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండే ప్రాంతాలు

**రాజేంద్రనగర్/బండ్లగూడ/శంషాబాద్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. నారం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిదిన్నర నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నారం, రాజేంద్రనగర్, ప్రధాన రహదారి, మాణిక్యమ కాలనీ, పరిసర ప్రాంతాలు, గాంధీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:00 వరకు కోత్వాల గూడ, ఔటర్ రింగ్ రోడ్డు, హనుమాన్ నగర్, రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాలు లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

కిస్మత్ పూర్ లో...లికిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం విద్యుత్ సరఫరాలు అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని ఎల్వీ ప్రసాద్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కే టి టి కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, గిరి దారి, గిరి దారి విస్టా, దర్గా కలుస్తాం, ఎల్వి ప్రసాద్, కిటీవీ విల్లా, నమః, మ్యాప్ ఫర్ కన్స్ట్రక్షన్ 80 యార్డ్స్, 60 యార్డ్స్ ప్రాంతాలు మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ధాత్రి ఎంక్లేవ్ పరిధిలోని శ్రీనివాస ఎంక్లేవ్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాస విల్లాస్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



**గగన్ పహాడ్ లో...**


గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మంగళవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు సర్వీస్ రోడ్డు గాలి, జి కాటేదాన్, మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ రవి ఫుడ్ ఫీడర్ పరిధిలో ఘన ప్రాంతాలైన రవి ఫుడ్ గాలి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్ తెలిపారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. సెక్షన్ పరిధిలోని జై భవాని విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తొండుపల్లి, ఊటుపల్లి, కిషన్ గూడ, రాయల్ విల్లాస్, సాయి విహార్, బృందావన్ కాలనీ, సదరన్ ఊట్ పల్లి, చౌదరి గూడ, మూస కాలనీ, చౌదరి గూడ గ్రామ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గొల్లపల్లి రోడ్డు, తొండుపల్లి తిరుమల శ్రీనివాస టౌన్షిప్, ఆశ్రమం రోడ్డు, పుస్తకాల మహేష్ వెంచర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. ఉదయం 10:00 నుండి 13:00 వరకు , 14:00 నుండి 17;00 వరకు, విద్యుత్తు పనుల నిర్వహణ, చెట్ల నరికివేత కారణంగా గొల్లపల్లి చిన్న గోల్కొండ పారిశ్రామిక విద్యుత్ ఫీడర్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.గొల్లపల్లి, రషీద్‌గూడ, చిన్న గోల్కొండ, రషీద్‌గూడ, హమీదుల్లా నగర్, పోచేటిగూడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## ఉస్మాన్ సాగర్ జలాశయాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించిన జలమండలి జేఎండీ

**రాజేంద్రనగర్, జూన్ 15(ప్రభాత ఉదయం)**



జలమండలి ఉస్మాన్ సాగర్ జలాశయాన్ని జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సందర్శించి, వర్షాకాల పరిస్థితులు, జలాశయ భద్రతా ఏర్పాట్లు, వరద సన్నద్ధత చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.జంట జలాశయాలకు వర్షాకాల ప్రవాహాలు ప్రారంభమైన నేపథ్యంలో తాజా పరిస్థితులపై సమీక్షించారు.ఉస్మాన్ సాగర్ జలాశయానికి సంబంధించి చేపడుతున్న సమగ్ర డ్యామ్ భద్రతా మూల్యాంకన అధ్యయనాల (జశీఎజూతీవష్ట్రవఅంఱజవ ఋఖఎ ఝటవ్ఎ జుఋుశ్రీఋఖఅశీఅ ౯బసఱవం) పురోగతిపై చర్చించారు. ఉస్మాన్ సాగర్ ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి జలాశయానికి చేరుతున్న ప్రవాహాల పరిస్థితిని పరిశీలించారు. వరద నీటి విడుదల సమయంలో ఎటువంటి అంతరాయం లేకుండా జలాశయ గేట్లు సమర్థవంతంగా పనిచేసేలా వాటి స్థితిగతులను తనిఖీ చేశారు.జలాశయ భద్రత, వరద నిర్వహణ మరియు ప్రజల రక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ అన్ని విభాగాలు అప్రమత్తంగా పనిచేయాలని జేఎండీ అధికారులకు సూచించారు. వర్షాకాలం మొత్తం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రాన్స్‌మిషన్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## సన్నాహక,అమలు దశలను విజయవంతం చేయాలి..

### స్టాప్ డయేరియా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.చంద్రరెడ్డి

**రంగారెడ్డి జిల్లా, జూన్15(ప్రభాత ఉదయం)**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ స్వర్ణకుమారి స్టాప్ డయేరియా క్యాంపెయిన్,పల్స్ పోలియో కార్యక్రమం,జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం,హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రరెడ్డి మాట్లాడుతూ..స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జూన్ 1 నుంచి జూన్ 15 వరకు సన్నాహక దశగా,జూన్ 16 నుండి జూలై 31 వరకు అమలు దశగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డయేరియా నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,ఓఆర్ఎస్ ప్యాకెట్లను అంగన్‌వాడీ కేంద్రాలు,పాఠశాలలు,ఆరోగ్య కేంద్రాలు,ఉపకేంద్రాలు,ఆసుపత్రుల్లో ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచాలని సూచించారు.అలాగే వల్నరబుల్ గ్రూపులకు తక్షణ ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని,పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలు,ఆరోగ్య సంస్థలలో ఓఆర్ఎస్ కార్నర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని కోరారు.జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జూలై 13న నిర్వహించనున్న కార్యక్రమం గురించి వివరించారు.1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రైవేట్ విద్యాసంస్థల ద్వారా డీ-వార్మింగ్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మొదటి విడతలో మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం ద్వారా తిరిగి మాత్రలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం గురించి మాట్లాడుతూ..14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం ఈ వ్యాక్సిన్ అందించనున్నట్లు తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థినులు,వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు తగిన అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు,వివిధ శాఖల ప్రతినిధులు,వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు,విద్యాశాఖ,మహిళా,శిశు సంక్షేమ శాఖ,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాతలు స్పందించినప్పుడే పాఠశాలల అభివృద్ధి

### రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**

దాతలు స్పందించినప్పుడే పాఠశాలల్లో అభివృద్ధి మరింత మెరుగవుతుందని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ అన్నారు.నూతన విద్యా సంవత్సరంను పురస్కరించుకొని సోమవారం అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విషిత ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు,ఫౌండర్ ఇషితలు పాఠశాల అవసరాలకు సంబంధించి విద్యార్థులకు చేతులు శుభ్రం చేసుకోవడానికి ఒక హ్యాండ్ వాష్ నిర్మాణం,20 కుర్చీలు,10 క్లాస్ రూమ్ టేబుల్స్ అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత దాతలకు అభినందనలు తెలియజేశారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ..సమాజంలో ఒక బడి గాని,ఒక గుడి గాని అభివృద్ధి సాధించాలంటే దాతలు ముందుకు వచ్చినప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని విషిత ఫౌండేషన్ వారి సహకారాన్ని కొనియాడారు.తర్వాత విషిత ఫౌండేషన్ ఫౌండర్ కుమారి ఇషిత మాట్లాడుతూ..తన తాత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తన వంతుగా నేను సైతం ప్రభుత్వ పాఠశాలలకు చేయూతను అందించాలని నిర్ణయం తీసుకున్నాని,తన సహకారం ఈ పాఠశాలకు ప్రతి సంవత్సరం ఇలాగే ఉంటుందని,కాబట్టి విద్యార్థులు కూడా బాగా కష్టపడి చదువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇషిత ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు,కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఇషిత ఫౌండేషన్ సభ్యులు




లక్ష్మయ్య,రామయ్య,ఈఆర్టీయూ రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సాగర్,పాఠశాల ఉపాధ్యాయులు రజియా బేగం,సాయిప్రసాద్ రావు,రంగారెడ్డి, సుజాత, రోజారాణి,జకీరా బేగం,జ్యోతి,హేమలత, పద్మావతి,సురేష్, కమలమ్మ,కవిత,కృష్ణవేణి,సరిత తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ..**

నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అత్తాపూర్ లో విద్యార్థిని, విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి శంకర రాథోడ్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలతల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



## భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు..

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**

భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, కార్మికుల సమస్యల పరిష్కారం, సామాజిక భద్రత మరియు సంక్షేమ కార్యక్రమాల కోసం సంఘం కృషి చేస్తుందని భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన అధ్యక్షులు బీ.రాములు తెలిపారు.సోమవారం హైదరాబాద్‌లోని బుద్వేల్ రైల్వేస్టేషన్ సమీపంలోని వెంకటేశ్వరకాలనీ ప్రభుత్వ పాఠశాలలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించి,నూతనంగా భవన నిర్మాణ కార్మికుల సంఘాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా బి.రాములు,ఉపాధ్యక్షులుగా కే.గోపాల్ రెడ్డి,టి. శివ,కార్యదర్శిగా బి.కృష్ణ, కోశాధికారులుగా బి.రవి,కె.చంద్రయ్యలు ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శులుగా కే.మల్లేష్ యాదవ్, డి.రాజురెడ్డి, వెంకట్, రాములు,శీను,నారాయణ,స్వామిలను ఎన్నుకున్నారు.అనంతరం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..కార్మికులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండా

### డివిజన్ పర్యటనలో తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం)**

ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలోని సమస్యలపై ఆయన పర్యటించారు.బస్తీలోని నాయకులతో కలిసి పర్యటిస్తూ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్లు,నూతన సిసి రోడ్,ప్యాచ్ వర్క్,ఎలక్ట్రిక్ కేబుల్,నూతన పోల్స్ లైట్ ఫిట్టింగ్స్ లైన్ సమస్యలపై బస్తీవాసుల సమస్యలు తెలుసుకుంటూ సుదీర్ఘంగా పర్యటించారు.సంబంధించిన అధికారితో మాట్లాడారు.డ్రైనేజ్ వ్యవస్థ పనులు,వీలైనంత తొందరగా నూతన సిసి రోడ్ పనులు ప్రారంభం అవుతాయని, అదేవిధంగా మాన్యువల్ కవర్స్ డామేజ్ పైప్ లైన్స్ పనులపై దృష్టి సారించాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని స్థానిక నాయకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్,కాలనీ ప్రెసిడెంట్ అడికె శివ,మన్మోహన్ రెడ్డి,శంకర్ రెడ్డి,అరుణ్,రాజ్,రాధాకృష్ణ,కనికర్ల కృష్ణ,పవన్ లద్ధ,మధుకర్,ఆనంద్ యాదవ్,వినోద్ శర్మ,లల్లి సింగ్,ముత్తుకూరు అశోక్,రాజేష్, జా,రాహుల్ సింగ్,ఠాగూర్,నారాయణరావు,సత్యం,నిర్మల్,కిరణ్,శివ చరణ్,కృష్ణ నాయక్,లాలూ నాయక్,మూర్తి,భీమ్రావు,విట్టల్ చారి,నరేందర్, పార్వతమ్మ, కవిత,రేణుక,లక్ష్మి,నిషా రుక్మిణి,సుమలత,అంజమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొయినాబాద్ లో ఘనంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు.

### చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భరత్ ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**మొయినాబాద్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**





మొయినాబాద్ మండల పరిధిలోని నదీమ్ నగర్ గ్రామంలోని కస్తూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాలలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు బోధనోపకరణలు అందించి వారితో కలిసి భోజనం చేశారు .రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్ , రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహా రెడ్డి , చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్, ఆయన సతీమణి రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ , ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండల అధ్యకులు మామయ్య , చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మున్సిపల్ చైర్మన్ లు ,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు,జిల్లా నాయకులు, మండల నాయకులు,సర్పంచులు ఎంపీటీసీలు,మున్సిపల్ కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, యూత్ కాంగ్రెస్ , మహిళా కాంగ్రెస్,ఎస్ సి సెల్ , ఎస్ టి సెల్ , బీసీ సెల్ , మైనార్టీ సెల్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు

**విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టిసారించాలి.**


**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15 ( ప్రభాత ఉదయం)**



ప్రభుత్వ పాఠశాలలలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలు అడిగారు. పాఠశాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన కమిటీని విద్యార్థులతో ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయించాలన్నారు. తరగతి గదులతో పాటు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, తదితర సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టుల్లో ప్రత్యేక దృష్టి సారిస్తే పదవ తరగతిలో మంచి మార్కులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. గతేడాది టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకంటే ఈ విద్యా సంవత్సరంలో ప్రస్తుత విద్యార్థులు బాగా చదివి ఇంకా ఎక్కువ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. సెలవులను ఎలా సద్వినియోగం చేసుకున్నారని, సమ్మర్ స్పెషల్ తరగతులకు ఎంతమంది హాజరయ్యారని అడిగారు. విద్యార్థులకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేయడం జరిగిందని, త్వరలోనే ఏకరూప దుస్తులను కూడా ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.







## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి.

**ప్రజావాణికి 55 దరఖాస్తులు... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15(ప్రభాత ఉదయం)**

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులలో 32 శాతం పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ వారం ప్రజావాణికి మొత్తం 55 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సంబంధిత వెబ్ సైట్ నుంచి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించాల్సి ఉందన్నారు. సర్వే, రెవెన్యూ, హౌసింగ్, పంచాయతీరాజ్, మున్సిపల్, డిఆర్డిఏ, విద్యుత్ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజావాణి ఆర్జీలు రావడం జరిగిందని, సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.పాఠశాలలు ప్రారంభమైనందున మండలాల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలను సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా కనీసం 20 శాతం ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారులందరూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చేరేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ముందుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అంతకుముందు హైదరాబాదు నుంచి వచ్చిన ప్రజావాణి సమన్వయకర్త సహదేవ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజావాణి దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించకుంటే సంబంధిత శాఖల నుంచి ఆర్జీలను కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజావాణిపై జిల్లా నుంచి ముగ్గురు అధికారులకు శిక్షణ ఇచ్చారని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రెవిన్యూ శాఖలో అత్యధికంగా ఆర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, భూ సమస్యలను ఎలాంటి ఇబ్బందులు రాకుండా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం ప్రజావాణిని రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నారని రాబోవు రోజుల్లో మండల స్థాయిలోనూ నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు అమ్మవారి దేవాలయాల వద్ద ఏర్పాట్లు చేయాలని వినతి

**బుద్వేల్, జూన్ 15 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని కలసి వినతి పత్రం అందచేస్తున్న స్థానిక నాయకులు పి సుధాకర్ గౌడ్, ఎ మాధవ్ రెడ్డి లు

బోనాల పండుగ వస్తున్న సందర్బంగా బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీ, నేతాజీనగర్, శ్రీరాంనగర్, వెంకటేశ్వర కాలనీలలో గల అమ్మవారి దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతు ఆ బస్తీలకు చెందిన శాయకులు పి సుధాకర్ గౌడ్, ఎ మాధవరెడ్డిలు సోమవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు. దేవాలయాలకు వెళ్లే రహదారులను బాగు చేయాలని, వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలని, అమ్మవారి దేవాలయాల పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి సంబందిత అధికారులకు చెప్పి పనులు జరిగేటట్లు చూస్తానన్నారు.





## 4 రోజుల్లోనే చోరీ కేసు ఛేదన

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15 (ప్రభాత ఉదయం)**

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రం భీంనగర్ లో తాళం వేసిన ఇంట్లో జరిగిన చోరీ కేసును గద్వాల టౌన్ పోలీసులు పోలీసులు వేగంగా ఛేదించారు. నిందితుల వద్ద నుంచి సుమారు 9తులాల బంగారం, 60 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు వెల్లడించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు.ఈ నెల 10వ తేదీన గద్వాల పట్టణం భీంనగర్ లో నివసిస్తున్న రహ్మత్ పాష ఇంటికి తాళం వేసి ఆఫీస్ కి వెళ్లాడు. ఇంటికి తాళం వేసియున్నారని గమనించిన గుర్తు తెలియని నిందితులు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న 9తులాల బంగారం, 60 తులాల వెండి ఆభరణాలు, రూ.7వేల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడి గుర్తించి గద్వాల టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ గద్వాల సీఐ టి.శ్రీను పర్యవేక్షణలో దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులు గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన మహబూబ్ తో పాటు మరో మైనర్ బాలుడ్ని గుర్తించారు. వీరిద్దరు గద్వాలకు వచ్చి కూలి పని చేసే వారని, డబ్బులు సరిపోనందున దొంగతనాలు పాల్పడేందుకు నిర్ణయించుకున్నారని ఇదే క్రమంలో ఈనెల 10న భీంనగర్ లో ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. నిందితులిద్దరు సోమవారం గద్వాల టౌన్ పరిధిలో చెనుగోనిపల్లి రోడ్డులో అరెస్టు చేసినట్లు నిందితుల నుంచి చోరీకి గురైన 9తులాల బంగారు, 60తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కాగా, అరెస్ట్ అయిన ఇద్దరు నిందితులలో ఒకరు మైనర్ (బాలనేరస్థుడు) అని ఎస్పీ తెలిపారు.కేసు నమోదైన నాలుగు రోజులో వ్యవధిలోనే నిందితులను పట్టుకుని, రికవరీ సాధించిన గద్వాల సీఐ టి.శ్రీను, టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ , సిబ్బంది చంద్రయ్య, కిరణ్, రామకృష్ణలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శంకర్, డీఎస్పీ వై.మొగులయ్య,సీఐ టి. శ్రీను, గద్వాల్ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## బావిలో పడి రైతు మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15 (ప్రభాత ఉదయం)**



మల్దకల్ మండలంలోని సద్దనోనిపల్లి గ్రామానికి చెందిన కుర్వ రామకృష్ణ (54) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందారు. సోమవారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని వ్యవసాయ బబావిలో నుంచి త్రాగు నీరు తెచ్చేందుకు డ్రిపు సహాయంతో బావిలోకి దిగగా.. డ్రిప్పు పైప్పు తెగిపోవడంతో బావిలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కాగ మృతునికి ఈత రాకపోవడం విశేషం మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మల్దకల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బాధితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15 ( ప్రభాత ఉదయం)**

ఖమ్మం నగరంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అమానుష ఘటనకు బాద్యులైన వారిని కఠినంగా శిక్షించాలని చాకలి ఎస్ సీ సాధన సమితి జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం చాకలి ఎస్ సి సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో బాలికపై అత్యాచారం చేసి, భవనం పైనుంచి తోసివేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు ఎండీ గౌస్‌పై కఠిన చర్యలు తీసుకుని చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను ముఖ్యమంత్రి పరామర్శించి, కుటుంబానికి సహాయం అందించాలని కోరారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు సంఘం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి దారుణమైన ఘటనలు పునరావృతం కాకుండా మహిళలు, బాలికల రక్షణ కోసం గట్టి నిఘా, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సింహులు, గౌరవాధ్యక్షులు బిసి నర్సింహులు, 12వ వార్డు కౌన్సిలర్ లతా రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ రజకజయశ్రీ, నాయకులు రాధాకృష్ణ , శ్రీనివాసులు, నర్సింహులు,కోట్ల వీరేష్, నాగరాజు, రజకజయశ్రీ, కేటిదొడ్డి మండల అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా కొనసాగుతున్న వీధి కుక్కల తరలింపు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15 (ప్రభాత ఉదయం)**

బహిరంగ ప్రదేశాలు, వీధుల్లో సంచరించే కుక్కలను అక్కడి నుంచి తరలించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం గద్వాల మున్సిపాలిటి పరిధిలోని భీంనగర్ లో 16వార్డు కౌన్సిలర్ వేదావతి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్, పశుసంవర్ధక శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాలనీలో సంచరిస్తున్న వీధి కుక్కలను ప్రత్యేక సిబ్బంది సహాయంతో సురక్షితంగా నిర్బంధించి, స్థానిక పశువుల ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యుల పర్యవేక్షణలో వాటికి సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. శస్త్రచికిత్సల అనంతరం వీటికి యాంటీ-రేబిస్ టీకాలు కూడా వేయనున్నారు. వార్డులలో కుక్కల సంఖ్యను అదుపు చేయడంతో పాటు, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకే ఈ డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఆపరేషన్లు పూర్తయిన తర్వాత, కోలుకున్న కుక్కలను తిరిగి యథాస్థానంలోనే వదిలిపెడతామని స్పష్టం చేశారు.




## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15(ప్రభాత ఉదయం)**

అమావాస్య సందర్భంగా సోమవారం గద్వాల పట్టణ నదీఅగ్రహారం రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమావాస్య సందర్భంగా ఆలయాలను భక్తులు అధిక సంఖ్యలు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకులు స్వామి వారి మూలవిరాట్ ను ప్రత్యేక పుష్పాల తో అలంకరించి మహా మంగళ హారతి ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంతంలో అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్ధం ఆలయ అధికారులు ఆలయం మెరుగైన సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణం భజన కీర్తనలతో మారుమోగింది.

# తెలంగాణలో ఉద్యాన పంటల ప్రత్యామ్నాయ పంట నిర్వహణ వ్యూహాలపై బులెటిన్ విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15 ( ప్రభాత ఉదయం)**



తెలంగాణలో ఎల్ నీ నో నేపథ్యంలో ఉద్యాన పంటల్లో ప్రత్యామ్నాయ పంట నిర్వహణ వ్యూహాలపై శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన బులెటిన్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అసెంబ్లీ వ్యవహారాలు, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లతో కలిపి విడుదల చేశారు. పంటలపై ఎల్లినో ప్రభావం, నష్టాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ రైతులకు సలహాలు, సూచనలు అందించాలని అధికారులను, వర్సిటీ వైట్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజి రెడ్డి ని ఆయన కోరారు. బులిటన్లో పొందుపరిచిన అంశాలు రైతులకు కచ్చితంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు నష్టాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, జన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజి రెడ్డి, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ శ్రీ షేక్ యాస్మిన్ భాష పాల్గొన్నారు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయడం, పంట సీజన్ పరిస్థితులను పర్యవేక్షించడం, వ్యవసాయ సలహాలను సమయానికి రైతులకు చేరవేయడం అత్యవసరం అని ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. డి. రాజి రెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయం మరియు ఉద్యాన పంటల విజయానికి ఋతుపవనాలు కీలక పాత్ర పోషిస్తుంది. సమయానికి ఋతుపవనాలు రావడం, సమానంగా వర్షపాతం పడటం, ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో అధిక దిగుబడులు సాధించడానికి అవసరం. 2026లో ఎల్ నినో ప్రభావం కారణంగా, భారత వాతావరణ శాఖ (×వీణ) అంచనాల ప్రకారం దేశవ్యాప్తంగా వర్షపాతం దీర్ఘకాల సగటు (ౖౣా)లో 90% మాత్రమే ఉండే అవకాశం ఉంది. తెలంగాణలో వర్షపాతం సమానంగా ఉ ండదని అంచనా. 2026లో ఎల్ నినో ప్రభావం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వర్షపాతం అసమానంగా, హెచ్చు తగ్గులు ఉండే అవకాశం ఉంది. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, తెలంగాణ మధ్య జిల్లాలు సాధారణం లేదా ఎక్కువ వర్షపాతం పడే అవకాశం ఉంది, అయితే ఉ త్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలలో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో రైతులు సాగు నష్టాలను తగ్గించుకోవడానికి, పంటల సాగు కొనసాగించడానికి ప్రత్యామ్నాయ పంట నిర్వహణ వ్యూహాలు అత్యవసరం ఒంటి అంశాలు ఈ బుల్ టెన్ లో పొందుపరిచినట్టు పై చాన్స్ లో తెలిపారు.

**బుల్ టెన్ లో పొందుపరిచినా కొన్ని అంశాలు**

వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల నిర్వహణలో కొన్ని ముఖ్యమైన చర్యలు అవసరం:

60--75 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైన తర్వాతే నేలలో విత్తనం చేయాలి.

నీటి సంరక్షణ కోసం ఎత్తైన బెడ్లు, మల్చింగ్, పంట కుంటలు ఏర్పాటు చేయాలి.

డ్రిప్ ఇరిగేషన్, ఫర్టిగేషన్ పద్ధతులు ఉపయోగించి నీటి వినియోగ సామర్థ్యం పెంచాలి.

పశువుల ఎరువు, వెర్మికంపోస్ట్, వేప చెక్కలు వంటి సేంద్రియ ఎరువులు వాడి నేల తేమ నిల్వ చేయాలి.

సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా పురుగులు, శిలీంద్రాలను నియంత్రించాలి.

సాధ్యమైన ప్రతి చోట ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించాలి. తెలంగాణ రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా స్వల్ప కాలిక రకాలు, నీటి ఎద్దడిని తట్టుకుని పంటలు ఎంచుకోవాలి. మల్చింగ్, డ్రిప్ ఇరిగేషన్, సేంద్రియ ఎరువులు వాడి నేల తేమ నిల్వ చేయాలి. నీటి ఎద్దడిని, అధిక వేడిని తట్టుకునేందుకు పైపాటుగా పిచికారి చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు, సలహాలు దించాలి. హార్టికల్చర్, ఇరిగేషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాల సమన్వయం అవసరం.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లవేళలా ముందుంటా



### సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగదను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

### పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకపుడి గాంధీ

**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రభాత ఉదయం)**

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానంద నగర్ మెయిన్ రోడ్ లో మిగిలిపోయిన సర్వీస్ రోడ్డు పనుల గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులు త్వరలోనే మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. రోడ్డు మధ్యలో ఉన్న మూడు కరెంటు స్తంభాలు తొలగించి సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్ శ్రీనివాసరావు, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు జి నర్సింగ్ రావు, శ్రీధర్ జి ప్రసాద్, కృష్ణ రాజు, నాయకులు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం, మల్లయ్య, శివ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 191 వద్ద నాలాను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ ఎ వి రంగనాథ్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి లు

**బుద్వేల్, జూన్ 15 (ప్రభాత ఉదయం):**



రాజేంద్రనగర్ జోన్ లో వర్షాలు వచ్చినప్పుడు వరద నీరు నిలచి ఉండి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న ప్రాంతాలు, రోడ్లపై నీరు నిలచి చెరువులా మారుతున్న ప్రాం తాలను సోమవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివిధ విభాగాల అధికారులతో కలసి పరిశీలిం చారు. వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. హైడ్రా కమిషనర్ వెంట హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్, డీసీపీ ట్రాఫిక్-4 రాహుల్ హెగ్డే, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ రామ క్రిష్ణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు, జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ ఇంచార్జి ఎస్ఈ నరేందర్ గౌడ్ లు ఉన్నారు. ఉప్పరపల్లి పిల్లర్ నెంబర్ 191 వద్ద రోడ్డుపై నీరు నిలచే ప్రాంతాన్ని మొదట హైడ్రా కమిషనర్ పరిశీలించారు. వర్షం పడ్డప్పుడల్లా వరద నీరు రోడ్డు పై చేరి చెరువులా మారుతుం డటం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని ఆయన ఈ ప్రాం తానికి వచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ, మ్యాన్హోల్స్ పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ నీటి నిల్వ సమస్యలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రెండు రోజులకొకసారి మ్యాన్హోల్స్ ను శుభ్రం చేయాలని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులకు సూచించారు. వర్షా కాలంలో ప్రజలు ఇబ్బం దులు పడకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

**రాందేవ్ బాబా దేవాలయం మార్గంలో...**

శివరాంపల్లి నుంచి ఆరాంఘర్ చౌరస్తా కు వెళ్లే మార్గంలో రాందేవ్ బాబా దేవాలయం వద్ద పరిస్థితిని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అక్కడి నుంచి శివరాంపల్లి నుంచి ఆరాంఘర్ వెళ్లే మార్గంలో పిల్లర్ నెంబర్ 265 వద్ద నీరు నిల్వ ఉండే ప్రాంతాన్ని పరిశీలించారు. నీరు నిల్వ ఉండటానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాలువలలో చెత్త, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలు ఉ ండకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శివరాంపల్లి నుంచి పీడీపీ చౌరస్తా కు వెళ్లే మార్గంలో బిగ్ డాడీ బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా వరద నీరు నిల్వ ఉండి ఆ రోడ్డంతా ఇబ్బందులు కలుగుతుండటాన్ని కూడా హైడ్రా కమిషనర్ పరిశీలించారు. నీరు నిల్వ ఉండటానికి గల కారణాలను పూర్తి స్థాయిలో తెలుసుకున్న తర్వాత తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరు నాలాలు, చెరువులు, వర్షం నీరు ప్రవహించే మార్గాలను కబ్జా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు

**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు, స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉ పాధ్యక్షులు, బండి రమేష్ స్వయంగా మందలపు సాయిబాబు చౌదరి కి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మందలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాత్రికేయ మిత్రులు, అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మందలపు సాయిబాబు చౌదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# ఆశే పెట్టుబడి... ఆపై 'డిజిటల్' దోపిడీ!

### చిన్న మొత్తాలతో గాలం... లక్షల్లో టోకరా

### టాస్క్‌ల పేరుతో సైబర్ కేటుగాళ్ల నయా దందా: అప్రమత్తంగా ఉ ండాలంటున్న సైబరాబాద్ డీసీపీ టి. సాయి మనోహర్

**శేరిలింగంపల్లి : జూన్15, (ప్రభాత ఉదయ)**




రోజుకు వేల రూపాయల ఆదాయం.. కొద్దిరోజుల్లోనే డబ్బు రెట్టింపు.. పార్ట్‌టైమ్ టాస్క్‌లు పూర్తి చేస్తే భారీ కమిషన్.. ట్రేడింగ్‌లో ఖచ్చితమైన లాభాలు.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఇవే ప్రకటనలు. నమ్మి అడుగు ముందడుగు వేస్తే జీవితకాల సంపాదన ఆవిరైపోతోంది. ఆధునిక సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయకులను నిలువునా ముంచుతున్నారు. ముఖ్యంగా టెలిగ్రామ్ గ్రూపులు, నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫార్ములు, ఫేక్ వెబ్‌సైట్లే వేదికగా ఈ 'డిజిటల్ దోపిడీ' యథేచ్ఛగా సాగుతోంది. సైబర్ నేరగాళ్ల మోసాల తీరు అత్యంత వ్యూహాత్మకంగా ఉ ంటోంది. మొదట సోషల్ మీడియా లేదా టెలిగ్రామ్ ద్వారా బాధితులను సంప్రదించి ప్రత్యేక గ్రూపుల్లో చేర్చుకుంటారు. తాము అంతర్జాతీయ కంపెనీలు, ప్రముఖ హోటళ్లు, రిసార్టులు లేదా పెద్ద బ్రాండ్ల ప్రతినిధులమని నమ్మిస్తారు. మొదట చిన్న మొత్తాలను పెట్టుబడిగా పెట్టించి, టాస్క్‌ల పేరుతో కొన్ని వందలు లేదా వేల రూపాయల లాభాలను బాధితుల ఖాతాలో వేస్తారు. దీంతో బాధితులకు నమ్మకం కుదురుతుంది. అదే వారి బలహీనతగా మార్చుకుని ప్రొడక్ట్ ప్రమోషన్, ఆన్‌లైన్ టాస్క్‌లు, ఆర్డర్ బుకింగ్' వంటి పనుల ద్వారా మరింత అధిక లాభాలు వస్తాయంటూ లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టేలా ప్రలోభపెడతారు.

**స్క్రీన్‌పై లాభాల పంట... చేతికి మాత్రం రావు!**

బాధితుడు పెట్టుబడులు పెంచిన కొద్దీ, కేటుగాళ్లు సృష్టించిన నకిలీ వెబ్‌సైట్ లేదా ట్రేడింగ్ యాప్‌లో లక్షల రూపాయల లాభాలు వచ్చినట్లు చూపిస్తుంది. డిజిటల్ స్క్రీన్‌పై కనిపిస్తున్న ఆ అంకెలను చూసి బాధితులు నిజమైన లాభాలే అనుకుని మురిసిపోతారు. తీరా ఆ డబ్బును విత్‌డ్రా (ఉపసంహరణ) చేసుకునే సమయానికి అసలు కథ మొదలవుతుంది. డబ్బులు డ్రా చేసుకోవాలంటే కొత్త కొత్త నిబంధనలు తెరపైకి తెస్తారు. మీ ఖాతా లాక్ అయింది దాన్ని అన్‌లాక్ చేయాలంటే అకౌంట్ వెరిఫికేషన్ ఫీజు, ట్యాక్స్ క్లియరెన్స్, సెక్యూరిటీ డిపాజిట్, వీఐపీ అప్‌గ్రేడ్ ఛార్జీలు చెల్లించాలి అంటూ మరిన్ని డబ్బులు డిమాండ్ చేస్తారు. ఇప్పటికే పెట్టిన పెద్ద మొత్తం ఎక్కడ పోతుందోననే భయంతో, ఆశతో బాధితులు అడిగినంత ఇస్తూనే ఉంటారు. చివరికి చేతిలో పైసా మిగలనప్పుడు సైబర్ నేరగాళ్లు సదరు బాధితులను బ్లాక్ చేసి మాయమవుతారు. సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ ప్రజలకు పలు సూచనలు చేశారు. టెలిగ్రామ్ లేదా సోషల్ మీడియా గ్రూపుల్లో వచ్చే అధిక లాభాల హామీలను అస్సలు నమ్మవద్దు తెలిపారు. ముందుగా డబ్బులు అడిగితే నో చెప్పండి పెట్టుబడి పెట్టమని లేదా టాస్కులు పూర్తి చేయాలంటే ముందుగా డబ్బు చెల్లించమని చెప్పే ఏ ఉద్యోగ అవకాశాన్నైనా మోసమని గ్రహించాలన్నారు. లింక్‌లపై క్లిక్ చేయొద్దని తెలియని వ్యక్తులు పంపే ట్రేడింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లు లేదా లింకుల్లో మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దని హెచ్చరించారు. ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే అప్రమత్తమై 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని డీసీపీ టి. సాయి మనోహర్ సూచించారు. ఎంత త్వరగా స్పందిస్తే అంత త్వరగా పోయిన సొమ్మును ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608